క్లుప్తంగా

పాఠశాలల సామాజిక తనిఖీలు అవసరం



మాట్లాడుతున్న ఎంఈఓ ఎ.రవీంద్ర

ఆకివీడు: సామాజిక తనిఖీల ద్వారా పాఠశాలల్లో నాణ్యమైన విద్య, వసతులు లభిస్తాయని ఎంఈఓ ఎ.రవీంద్ర చెప్పారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఒక రోజు ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ ప్రతినిధులకు ముగ్గురు తర్ఫీదు పొందిన ఉపాధ్యాయులు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్వీ నారాయణ, పురుషోత్తం, ఏడుకొండలు, ఎంఈఓ-2 సీతారామయ్య, హెచ్ఎం తోట పోతరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థి సమగ్ర వికాసం నిర్వహణ



సమగ్ర వికాస కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

కాళ్ల: మండలంలోని కోపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థి సమగ్ర వికాసం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమం నిర్వహించిన లెనిన్ బాబుని అభినందిస్తూ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నిర్మలదేవి, వైయస్ ఆచారి, స్వామినాయుడు, కె.సుబ్బరాజు, ఎస్.మాణిక్యాలరావు, మ్యూజిక్ టీచర్ సత్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

మూడు నుంచి సీపీఎం జిల్లా మహాసభలు



సమావేశంలో మాట్లాడుతున్న బలరామ్

భీమవరం: జనవరి 3, 4, 5 తేదీల్లో సీపీఎం 26వ జిల్లా మహా సభలు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బి.బలరామ్ చెప్పారు. మహాసభల వివరాలను మంగళవారం విలేకరులకు తెలిపారు. 3వ తేదీన భీమవరం పట్టణంలోని కొత్త బస్టాండ్ నుంచి ప్రజాప్రదర్శన ప్రారంభమవుతుందని అనంతరం పాత బస్టాండ్‌లో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వి.గోపాల్, బి.వాసుదేవరావు పాల్గొన్నారు.

హమాలీలకు కార్మిక చట్టం రూపొందించాలి

హమాలీలకు సమగ్ర కార్మిక చట్టం రూపొందించి అమలు చేయాలని సీపీఎం భీమవరం పట్టణ కార్యదర్శి బి.వాసుదేవరావు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భీమవరం పట్టణం జువ్వలపాలెం రోడ్డులో మంగళవారం హమాలీ కార్మికులతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో డి.త్రిమూర్తులు, డి.నాగేశ్వరరావు, కనకం శ్రీను, రాంబాబు, లక్ష్మణరావు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

ఆకివీడు: విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణరాజు చెప్పారు. మండలంలోని అయిభీమవరం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పలు క్రీడా కోర్టులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని జెడ్పీ ఉన్నత పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. ప్రతీ స్కూల్‌ను ఒక దాతకు దత్తత ఇచ్చామన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కనుమూరు అబ్బాయిరాజు, మోటుపల్లి ప్రసాద్, కొత్తపల్లి నాగరాజు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



భీమవరం (ప్రకాశం చౌక్): బిర్యానీ దుకాణం వద్ద జనం సందడి



భీమవరం (ప్రకాశం చౌక్): కూల్ డ్రింక్‌ల ఆఫర్లతో కేకుల అమ్మకాలు

వాడవాడలా సందడి వాతావరణం

భీమవరం (ప్రకాశంచౌక్): పట్టణంలో న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మంగళవారం రాత్రి పట్టణంలో వాడవాడలా నూతన సంవత్సర వేడుకలను చిన్నా పెద్దా కలిసి ఉత్సాహంగా నిర్వహించారు. కేకుల, రంగుల దుకాణాల వద్ద జన సందడి నెలకొంది.

నూతన సంవత్సర శుభాకాంక్షలకు ఏర్పాట్లు

ఆకివీడు: నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకునేందుకు పలువురు ఏర్పాట్లు చేసుకున్నారు. తమ అభిమాన నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు, శ్రేయోభిలాషులకు కొత్త సంవత్సరంలో అన్నీ శుభాలు జరగాలని ఆకాంక్షిస్తూ పూల బొకేలు, దండులు, పండ్లు సిద్ధం చేసుకున్నారు. న్యూఇయర్ గ్రీటింగ్ కార్డులు కూడా అమ్మకానికి సిద్ధంగా ఉంచారు. మంగళవారం సాయంత్రం నుంచి మార్కెట్లలో సందడి పెరిగింది. పలు చోట్ల కేకుల విక్రయాలు, పలావ్ విక్రయ కేంద్రాల్ని ఏర్పాటు చేశారు. అర్ధ రాత్రి వరకూ ఉత్సవాలు చేసుకున్నారు. ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై హనుమంతు నాగరాజు ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉండి: కాళ్ల మండలం పెదఅమిరం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించే నూతన సంవత్సర వేడుకల్లో నాయకులు పాల్గొనాలని మండల అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు తెలిపారు. పార్టీ నియోజ కవర్గ ఇన్‌చార్జి పీవీఎల్ నర్సింహరాజు ఉదయం ఎనిమిది గంటల నుంచి కార్యాలయంలో అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు.



భీమవరం (ప్రకాశం చౌక్): రంగల అమ్మకాలు



ఆకివీడు: అమ్మకానికి సిద్ధం చేసిన కేకులు



ఆకివీడు: సిద్ధం చేసిన బొకేలు

రిటైర్డ్ పోలీసులకు అండగా ఉంటాం



పదవీ విరమణ చేసిన పోలీసులను సత్కరిస్తున్న ఎస్పీ అద్నాన్ నయీం అస్మి

భీమవరం: పదవీ విరమణ చేసిన పోలీస్ సిబ్బందికి పోలీస్‌శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎస్పీ అద్నాన్ నయీం అస్మి అన్నారు. పోలీసుశాఖలో సుదీర్ఘకాలం విశేష సేవలు అందించి మంగళవారం పదవీ విరమణ చేసిన ఇద్దరు అధికారులను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సత్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. యలమంచిలి పోలీసు స్టేషన్‌లో ఏఎస్ఐగా పని చేస్తున్న ఎస్‌కే దుర్గారావు, భీమవరం పట్టణ ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో ఏఎస్ఐగా పనిచేస్తున్న ఎం.శ్రీనివాసరావు దంపతులను ఎస్పీ అద్నాన్ నయీం అస్మి శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను బహూకరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) వి.భీమారావు, నరసాపురం డీఎస్పీ జి.శ్రీవేద, జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సీహెచ్ మోజేష్, తదితరులు పాల్గొన్నారు.

గాంధీ భవనం అభివృద్ధికి కమిటీ

భీమవరం: నిడమర్రు మండలం పెదనింద్రకొలనులోని మహాత్మా గాంధీ భవనం అభివృద్ధికి నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు జిల్లా సర్వోదయ మండలి కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గాంధీ భవనాన్ని పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయడానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కమిటీ గౌరవాధ్యక్షుడిగా నడింపల్లి భీమరాజు, అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్ఎల్ఎస్ బాపిరాజు, ఇందుకూరి ప్రసాదరాజు, కోశాధికారిగా సాగిరాజు జానకీరామరాజు, కార్యవర్గ సభ్యులుగా పెన్మెత్స సత్తిరాజు, ఆర్‌వీఎస్ రాజు, వేగేశ్న సుబ్బరాజు, కేవీ సత్యానారాయణమూర్తి, ఈపూరి సత్యనారాయణ నియమితులయ్యారని తెలిపారు.

అనధికార డంపింగ్‌లను నిరోధించాలి



అధికారులతో మాట్లాడుతున్న మున్సిపాలిటీ ప్రత్యేకాధికారి రాహుల్ కుమార్‌రెడ్డి

భీమవరం (ప్రకాశంచౌక్): పట్టణంలో పలు ప్రాంతాల్లో అనధికారికంగా వ్యర్థాలను డంపింగ్ చేస్తున్న ప్రాంతాలను గుర్తించి, నిరోధించాలని జిల్లా జేసీ, మున్సిపాలిటీ ప్రత్యేకాధికారి రాహుల్ కుమార్‌రెడ్డి ఆదేశించారు. సదరు ప్రాంతాల్లో డంపింగ్ చేస్తున్న వారిని గుర్తించడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే వివిధ ప్రాంతాల్లో డంపింగ్ యార్డ్ నందు చెత్తను తగలబెడుతున్న వారిని గుర్తించి వారిపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా చెత్తను బహిరంగ ప్రదేశంలో పారవేస్తున్న వారిని గుర్తించి వారికి నోటీసులు జారీ చేసి పెనాల్టీలు విధించాలని ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ చైతన్య, సిబ్బంది పాల్గొన్నారు.

వేతన ఒప్పందం కుదిరింది

ఉండి: ముఠా కార్మికులు, సిమెంట్, ఐరన్ షాపుల యజమానుల మధ్య వేతన ఒప్పందం కుదిరిందని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మంగళవారం తెలిపారు. ఈ ఒప్పందం ప్రకారం సిమెంట్ బస్తా కొట్టులో దిగుమతికి రూ.3, ఎగుమతికి రూ.5, కొనుగోలుదారుడి వద్ద దిగుమతికి రూ.7, మొదటి అంతస్తులో దిగుమతికి రూ.15 లారీ మామూలు టన్నుకు రూ.75, ఐరన్ కట్ట దిగుమతికి రూ.250, కొనుగోలుదారు వద్ద దిగుమతికి రూ.325, లారీ మామూలు టన్నుకు రూ.80 చెల్లించేలా ఒప్పందం కుదిరినట్లు తెలిపారు. సమావేశంలో షాపుల యజమానులు కేవీవీఎస్ కిరణ్, కేవీఎస్ రాజు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, సీపీఐ మండల కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు, శ్రీనివాస్, వైంకట్రావు పాల్గొన్నారు.

దాడి కేసు నమోదు

భీమవరం: పట్టణంలోని చినపేట అంబేడ్కర్ విగ్రహం వద్ద కొవ్వాడ సాయి, విక్టర్‌బాబు మరో ముగ్గురు చెన్నంశెట్టి మహేశ్వర్, అతని స్నేహితులపై దాడి చేశారు. దీనిపై మహేశ్వర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసినట్లు భీమవరం వన్‌టౌన్ ఎస్సై బీవై కిరణ్‌కుమార్ తెలిపారు.

పండుగల్లో సంక్రాంతికి ప్రత్యేక స్థానం



సంక్రాంతి సంబరాలు ప్రారంభిస్తున్న దృశ్యం

భీమవరం: మన సంస్కృతి, సాంప్రదాయాలలో పండుగలు ప్రధానమైనవని పండుగల్లో సంక్రాంతికి ప్రత్యేక స్థానముందని మహిళా సంక్షేమశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మీకాంతం అన్నారు. శ్రీవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు మున్సిపల్ (పీఎస్ఎం) గరల్స్ హైస్కూల్‌లో మంగళవారం సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలను ప్రారంభించారు. వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు సంప్రదాయ బద్దంగా ప్రారంభించామన్నారు. జనవరి 12 వరకు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం వారణాసి రాధాకృష్ణ, అరసవల్లి సుబ్రహ్మణ్యం, గంధం శ్రీదేవి, కె.శిరీష, కలిగొట్ల గోపాల శర్మ, ఎండీ సరోజిని, దండు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరిలో దివ్యాంగుల ఆటల పోటీలు



దివ్యాంగుల ఆటల పోటీల షెడ్యూల్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

భీమవరం: దివ్యాంగులు అన్ని రంగాల్లో ముందుంటారని భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. రాష్ట్ర డఫ్అండ్‌డమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి డఫ్అండ్‌డమ్ (మూగ చెముడు)వ్యక్తుల ఆటల పోటీల షెడ్యూల్‌ను మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విడుదల చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కె తాతారావు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన యూత్ క్రిస్మస్ సంబరాలు



ఉండి: బెలూన్లు ఎగురవేస్తున్న క్రైస్తవులు

ఉండి: ఎన్నార్పీ అగ్రహారంలోని ట్రినిటీ లూథరన్ చర్చ్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఏడాది చివరి రోజు 31న యూత్ క్రిస్మస్ వేడుకల సంబరాలు అంబరాన్నంటాయి. మంగళవారం వేకువ జాము నుంచి ప్రారంభమైన యూత్ క్రిస్మస్ సంబరాల్లో భాగంగా ముందుగా క్రిస్మస్ క్యారల్స్ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉండి సెంటర్‌లో పేరిష్ పాస్టర్ రైట్ రెవరెండ్ డి.మేషక్ సతీష్ కుమార్, సంఘ సీఆర్ పి.కరుణాకరరావు ఆధ్వర్యంలో యూత్ సభ్యులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం యూత్ క్రిస్మస్ వేడుక సందర్భంగా బెలూన్స్ ఎగురవేసి డ్యాన్సులు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ మేషక్ మాట్లాడుతూ యువత క్రీస్తుకు సాక్షులుగా పని చేస్తూ దైవ కార్యాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉంద ని అన్నారు. కార్యక్రమంలో యూత్ కమిటీ ప్రతినిధులు కమతం చంటి, గుమ్మడి ప్రభాస్, చిగురుపాటి సామ్యూల్, సంఘ పెద్దలు గుమ్మడి బుజ్జి, చుక్కా శేఖర్, ముత్యం కుమార్, పారుపూని ప్రశాంత్ కుమార్, ముత్యం అనిల్, సోడదాసి జోసఫ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభువు ఆదర్శాలను గౌరవించాలి

కాళ్ల: ఏసు ప్రభువు ఆదర్శాలను గౌరవించడానికి క్రిస్మస్ సంతోషకరమైన సందర్భమని ఆకివీడు జీవన ప్రార్థన పరిచర్య పాస్టర్ జ్ఞాన్ ప్రకాష్ పేర్కొన్నారు. మంగళవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రెవరండ్ జి.ప్రకాష్ సభాధ్యక్షత వహించారు. సంఘ సీఆర్ మాణిక్యాలరావు మాట్లాడుతూ ఏసు జన్మదిన గొప్పతనాన్ని వివరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూడి వెంకట పర్రాలు,పాస్టర్ డేవిడ్ రాజు,ప్రభు కుమార్,మోషే రాజు, కుమార్ రత్నం తదితరులు పాల్గొన్నారు.



కాళ్ల: కోపల్లెలో క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న డీఎన్ రాజు కుటుంబ సభ్యులు



ఉండి: యూత్ క్రిస్మస్ క్యారల్స్ నిర్వహిస్తున్న ట్రినిటీ లూథరన్ చర్చి యూత్ సభ్యులు

ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నాగరాణి

భీమవరం: ఏపీ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ భీమవరం శాఖ నూతన సంవత్సర క్యాలెండర్‌ను కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

భీమవరం అర్బన్: నిరుపేదలు, అనారోగ్య బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం అందిస్తున్న పింఛన్‌ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. చినఅమిరంలో మంగళవారం విశ్వశాంతి వృద్ధాశ్రమంలో సామాజిక పింఛన్ల పంపిణీలో కలెక్టర్ పాల్గొని పింఛన్ సొమ్మును అందజేశారు.